తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
04 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :



## లక్ష్మి నంబులాద్రి స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

- ❍ కన్నుల పండుగగా దేవుని పల్లి జాతర
- ❍ హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 03(జనంసాక్షి) :** శ్రీ లక్ష్మీ నంబులాద్రి స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆకాంక్షించారు. మంగళవారం మండలంలోని దేవుని పల్లి లో శ్రీ లక్ష్మి నంబులాద్రి స్వామి రథోత్సవం,జాతర సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వారి కృపా కటాక్షాల తో పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, పాడిపంటలు,భోగభాగ్యాలతో విరాజిల్లాలని స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని రానున్న రోజుల్లో నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో పయనించాలని వేడుకున్నారు.ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు.అనంతరం రథంపై ఉన్న ఉత్సవ విగ్రహాలను దర్శించుకున్నారు. ఉదయం పెద్దపల్లి డి సి పి రామ్ రెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ లు స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తి రథోత్సవంలో పాల్గొన్నారు. ఉదయం రథోత్సవం గ్రామం పురవీధుల్లో యాత్రను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. సర్పంచ్ అట్లా కుమార్,ఉత్సవ కమిటీ చైర్మన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,పలువురు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై
## నిషేధాజ్ఞల కొనసాగింపు..

- ❍ అనుమతి లేని డ్రోన్‌లు,డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు..
- ❍ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..
- ❍ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..



**గోదావరిఖని, జనంసాక్షి :** సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.మద్యం మత్తులో వీధులు, రోడ్లపై అసభ్య పదజాలంతో మాట్లాడడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని,ఈ పరిస్థితులకు కళ్లెం వేసి ప్రజల భద్రతను పరిరక్షించేందుకు నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-02-2026 నుండి 01-03-2026 వరకు× అమలులో ఉంటాయని, పరిస్థితులను బట్టి ఈ కాలపరిమితిని మరింత పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

**డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞల పొడిగింపు:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై

మిగతా 8లో

### రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలంతా
## కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు
### అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే నిదర్శనం



**బిజెపి, బీఆర్ఎస్ ఇద్దరు కలిసి కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మేయర్ స్థానం గెలవకుండా కుట్ర**

**ఈనెల 5న చొప్పదండి నియోజకవర్గం లోని గుమ్లాపూర్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బహిరంగ సభ హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**చొప్పదండి ఎమ్మెల్యే , కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** చొప్పదండి ఎమ్మెల్యే , కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ తో పాటు పలువురు నేతలతో కలిసి మంగళవారం రోజు నగరంలోని వి – పార్క్ హోటల్ లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... ఈనెల 11న జరగనున్న మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 5వ తారీఖున ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరుకానున్నారు. చొప్పదండి లోని గుమ్లాపూర్ గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు.
పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించే అవకాశం ఉంది.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో గత రెండు సంవత్సరాల నుండి మేము చేసిన అభివృద్ధి, సంక్షేశం, రానున్న మూడు సంవత్సరాల్లో చేయనున్న అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా ప్రజలతో సమావేశం కావడానికి నిర్ణయించుకున్నారని తెలిపారు. ఈ సమావేశానికి మన జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఈ జిల్లాకు సంబంధించినటువంటి అందరూ శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, లైబ్రరీ చైర్మన్లు, మార్కెట్ చైర్మన్ లు, వివిధ హోదాల్లో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అందరూ హాజరు కాబోతున్నారన్నారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాకు సంబంధించి కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి మున్సిపాలిటీ, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయబోతున్నామని, ఏ సర్వే చూసినా జిల్లా ప్రజలు ఇవ్వనున్నారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రానుంది. రాష్ట్రంలో ఇదే విజయ పరంపర కొనసాగుతుందని, 2023 శాసనసభ ఎన్నికల అప్పుడు ఆనాడు బిఆర్ఎస్ ను గద్దెదింపి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టిన నాటినుండి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం కొనసాగుతుంది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సున్నా కు పరిమిత మయ్యిందని, 2023 ఎన్నికల అప్పుడు ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని, ప్రతిపక్ష పాత్ర వశించలేనటువంటి అసమర్ధ స్థితిలో బిఆర్ఎస్ నాయకత్వం ఉంది, అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మేము పెద్ద ఎత్తున విజయం సాధించామన్నారు.
అందరికీ మా విజ్ఞప్తి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీలో చాలామంది దరఖాస్తు చేసుకున్నారని, ఆశించడం తప్పు కాదు నాయకత్వం కోరుకోవడం, పోటీ చేయాలనుకోవడం తప్పు కాదు కానీ పార్టీ ఒకసారి అభ్యర్థులను నిర్ణయించిన తర్వాత ఎవరైనా ఇండిపెండెంట్ ఉంటే వారందరూ ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎవరికైతే అధికారికంగా బీఫామ్ ఇస్తుందో వాళ్లందరికీ మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని, ఈ మూడు సంవత్సరలతో పాటు మరో ఐదేళ్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి ఉండబోతుందన్నారు.
కరీంనగర్ కార్పొరేషన్ ఒక సేఫ్ సిటీ, ఒక సెక్యూరిటీ సిటీ గా ఉండాలంటే కరీంనగర్ తో పాటు మిగతా మున్సిపాలిటీలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నామని డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం తెలిపారు.

## ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ఆశా డే



**ముత్తారం ఫిబ్రవరి 03(జనంసాక్షి)**ముత్తారం మండల కేంద్రంలోని పిహెచ్సిలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో 'ఆశాడే'ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆశా వర్కర్లు పర్యటిస్తూ ప్రజల మనోభావాలు తెలుసుకుంటూ వారికి అవసరానికి సరైన సలహాలు అందజేస్తూ ముందుకు వెళ్లాలన్నారు .గ్రామాలలో ఆశాలు అవగాహన ద్వారా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు తీసుకోవాలని పిలుపునిచ్చారు. రక్తపోటు మధుమేహం క్యాన్సర్ లాంటి పరీక్షలు వాటి ప్రాముఖ్యతను వివరించి స్క్రీనింగ్ పరీక్షలకు అందరూ హాజరయ్యేటట్లు చూడాలని అన్నారు. ఎండలు విపరీతంగా పడుతున్నందున వడదెబ్బ తగలకుండా అన్ని జాగ్రత్తలు తెలియపరచాలని ,ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. జాతీయ టీబీ నియంత్రణలో భాగంగా ప్రతి ఆశా కార్యకర్త విధిగా తెమడ పరీక్షలు చేయించాలన్నారు.ప్రతి నెల మొదటి మంగళ వారం ఆశాల డే గా మనం జరుపుకుంటున్నామన్నారు. అలాగే ప్రజల ఆరోగ్య జాగ్రత్తలలో భాగంగా దోమల నివారణతో పాటుగా అవి వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీఫాం ల అందజేత



**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న చేతుల మీదుగా మంగళవారం క్యాంప్ కార్యాలయంలో మంథని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ 13 వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీఫాం లను అందజేశారు. మొదటి వార్డు - కుర్ర లింగయ్య, రెండవ వార్డు - నూకల కమల్, మూడవ వార్డు - శ్రీపతి బానయ్య, నాల్గవ వార్డు - మద్దికట్ల స్రవంతి - రమేష్ బాబు, ఐదవ వార్డు - ముస్కుల సయేందర్ రెడ్డి, ఆరవ వార్డు - పోలు రజిత - శివ, ఏడవ వార్డు - జంబోజు శ్రీమతి - సమ్మయ్య, ఎనిమిదవ వార్డ్ - లైశెట్టి రజిత - రాజు, తొమ్మిదవ వార్డు - మారుపాక నిహారిక నాగరాజు, పదవ వార్డు - పెంటరి రాజు, పదకొండవ వార్డు - వోడ్నాల శ్రీనివాస్, పన్నెం డవ వార్డు - వేముల లక్ష్మి - సమ్మయ్య, పదమూడవ వార్డు - ఎల్లెంకి వంశీ లకు కాంగ్రెస్ పార్టీ బీఫామ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంథని మున్సిపల్ ప్రజలందరూ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబ బలపరిచిన అభ్యర్థుల కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు మీద ఓటు వేసి మంథని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా బాట




**మంథని, (జనంసాక్షి) :** విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పాలకుర్తి మండలం విద్యుత్ శాఖ అధికారి ఏఈ ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం మంథని నియోజక వర్గం పరిధిలోని జీడీ నగర్ లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పలు వీధుల్లో ఆయన పర్యటించారు. ఆయా కాలనీవాసులను విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర రమ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ విన్నూతనంగా ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉదయ్, సబ్ ఇంజనీర్ రాజు కుమార్, లైన్ ఇన్ స్పెక్టర్ కిరణ్, లైన్ మెన్ లక్ష్మణ్, మోతిలాల్, పంచాయతీ కార్యదర్శి సంజీవ్, వార్డు సభ్యులు నిర్మలా, వైష్ణవి, స్వరూప, రాజేశం, జ్యోతి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుకో తెలంగాణ-బాగా చదవండి మిషన్ 10వ తరగతి పోస్టర్ ఆవిష్కరణ

### నేటి బాలలే రేపటి పౌరులు

### బ్రాంచ్ మేనేజర్ పోతుగంటి నరేష్



**మల్లాపూర్, ఫిబ్రవరి03 (జనంసాక్షి)**శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన "చదువుకో తెలంగాణ - బాగా చదవండి-మిషన్ 10వ తరగతి" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కేతిరి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మెట్‌పల్లి బ్రాంచ్ మేనేజర్ పోతుగంటి నరేష్ మాట్లాడుతూ? తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు మొత్తం రూ.2.2 కోట్ల విలువైన నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు వివిధ స్థాయిల్లో బహుమతులు అందజేయబడతాయని వివరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, వివి రావుపేట జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జలపతి రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ప్రతిభా పురస్కారాలు సాధించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి సర్పంచ్ రాజేందర్, వెంకట్రావుపేట సర్పంచ్ వెంకటేష్, నాయకులు బిట్ల నరేష్, మినుగు చంద్రశేఖర్, శ్రీరామ్ లైఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కొడిమ్యాల రాజేందర్, నిమిషకవి రాజేష్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జలపతి రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, ఐయుష్, వెంకటరమణ, రాజమల్లయ్య, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తి



**జనం సాక్షి రాయికల్:**రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో బీ-ఫారాల కేటాయింపులో అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు రాజీనామా చేశారు.కాంగ్రెస్ పార్టీ యువజన శాఖ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగరాజు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు తాటిపాముల మమత పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని జేఏసీ ప్రెస్ క్లబ్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మ్యాకల రమేష్ మాట్లాడుతూ ..కాంగ్రెస్ పార్టీ తరఫున నిరంతరం ప్రజాసేవ చేస్తూ,గడపగడపకు వెళ్లి సభ్యత్వాలు నమోదు చేసిన నిజమైన కార్యకర్తలకు కాకుండా, పార్టీలో సభ్యత్వం కూడా లేని వారికి బీ-ఫారాలు కేటాయించడం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు,సొంత ఖర్చులతో అహర్నిశలు పనిచేసినా వారికి అవకాశం ఇవ్వకపోవడం పార్టీ విధివిధానాలకు విరుద్ధమని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఇది ఘోరమైన మోసమని అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ తరఫున బీఆర్ఎస్‌కు చెందిన లీడర్లకు బీ-ఫారాలు కేటాయించారని ఆరోపణలు చేశారు.జిల్లాలోని ఇద్దరు పెద్ద నాయకుల మధ్య జరుగుతున్న వర్గపోరాటాల కారణంగా స్థానికంగా పనిచేసిన నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.తనకు 2వ వార్డులో బీ-ఫారం కేటాయించినప్పటికీ, కార్యకర్తల ఆవేదన,కన్నీళ్లను చూసి తాను పోటీలో నిలబడనని ప్రకటించారు. అనంతరం పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన తమలాంటి వారికి కాకుండా,కాంగ్రెస్ కండువా కూడా లేని వ్యక్తులకు టికెట్లు ఇవ్వడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తాను 9వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీకి సిద్ధమైనప్పటికీ బీ-ఫారం ఇవ్వకపోవడంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు తాటిపాముల మమత మాట్లాడుతూ...పార్టీ కోసం పనిచేసే మహిళా కార్యకర్తలకు గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు 5వ వార్డులో బీ-ఫారం కేటాయించకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పూర్తిగా పోయిందని, ఈ ప్రభుత్వాన్ని తాము అంగీకరించేది లేదని స్పష్టం చేశారు.

## వయోవృద్ధులకు వైద్య పరీక్షలు

**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**సిరిసిల్ల లోని డే కేర్ సెంటర్ లో డాక్టర్ లు వయోవృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల వరకు ఆధార్ కార్డుతో వచ్చి పరీక్షలు చేయించుకుని మందులు స్వీకరించి మీ ఆరోగ్యాన్ని సజావుగా ఉంచుకోవాలని వయోవృద్ధుల అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య, జనపాల శంకరయ్యలు సూచించారు. అలాగే ఇక్కడ ఉన్న ఆట వస్తువులను సైక్లింగ్ ని చేస్తూ, ఉల్లాసంగా ,ఉత్సాహంగా జీవితం గడపాలని అన్నారు, ఈకార్యక్రమంలోవయోవృద్ధుల రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య, అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య ,ప్రధాన కార్యదర్శి కోడం నారాయణ, కోశాధికారి దొంత దేవదాసు, బెజవాడ కైలాసం, మాది రెడ్డి అంజనాదేవి, మొదలైన వారు సుమారు 20మంది వరకు పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నారు.



## నియోజక వర్గ స్థాయి సీఎం కప్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థులు



**జనం సాక్షి రాయికల్:**ఇటీవల అల్లీపూర్ లో జరిగినమండల స్థాయి వాలీబాల్, ఖో,కబడ్డీ, అథ్లెటిక్స్ నందు ప్రతిభ కనబరిచి 24 మంది విద్యార్థిని విద్యార్థులు త్వరలో జగిత్యాల లో జరిగే జగిత్యాల నియోజకవర్గ స్థాయి సి. ఎం. కప్పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్,పీడీ క్రిష్ణ ప్రసాద్ తెలిపారు ఎంపికైన విద్యార్థులను సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు,సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్ ఉప సర్పంచ్,వినయ్, వార్డ్ మెంబర్లు,గ్రామ పెద్దలు అభినందించారు.

# విద్యారంగానికి, తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం



## బి,ఆర్,ఎస్,వి, నాయకులు కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026?27 కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందనిబి,ఆర్, ఎస్,వి, విద్యార్థి నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు, అదే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తీవ్రంగా విమర్శించారు.మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని కనీసం పట్టించుకునే పరిస్థితి కూడా లేదని మండిపడ్డారు. బడ్జెట్‌లో చేసిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో మాత్రం విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేకుండా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ నుంచి బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కుల విషయంలో వారు నోరు మెదపలేని దయనీయ స్థితిలో ఉన్నారని విమర్శించారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని కూర్చోవడం సిగ్గుచేటు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.అదే టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీలు పార్లమెంటులో ఉంటే తెలంగాణకు ఈ స్థాయిలో అన్యాయం జరిగేది కాదని గుర్తు చేశారు.బడ్జెట్ ప్రసంగాలు ఎంత గొప్పగా చేసినా, పేదలు–మధ్యతరగతి ప్రజలకు విద్య మాత్రం ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు.ఫీజులు, విద్యా ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ, విద్యార్థులకు ఊరట కలిగించే ఒక్క నిర్ణయం కూడా ఈ బడ్జెట్‌లో లేదన్నారు. విద్యారంగ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బడ్జెట్‌ను పునఃసమీక్షించి, విద్యారంగానికి తగిన నిధులు కేటాయించడంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధులను వెంటనే మంజూరు చేయాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, అరెల్లి వినయ్, మహమ్మద్ అమీర్, కుర్ర విష్ణు,సోహెల్, షైక్ షా?యైబ్ అక్తర్, పల్లపు మణి,తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి.. దీర్ఘకాలంపాటు ఆదాయం




## మండల వ్యవసాయ అధికారి అనూష

**ముస్తాబాద్ ఫిబ్రవరి 3( జనం సాక్షి)**ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులు అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి అనూష పేర్కొన్నారు.మండలంలో మంగళవారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులతో కలిసి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఒసే అధికారి అనూష ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు, మార్కెటింగ్ సదుపాయాలు, భవిష్యత్‌లో వచ్చే ఆదాయం, తదితర అంశాలపై వివరించారు.మెగా ప్లాంటేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో కలిపి రైతుల ద్వారా ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుని, ప్రణాళిక ప్రకారం విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు.ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు రైతులు ఆసక్తితో ముందుకు రావాలని, ఈ పంట అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి, ఆదాయం వస్తుందని వెల్లడించారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేందుకు పీఏసీఎస్ లకు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ ఏఓలకు, ఏఈవోలకు లక్ష్యం కేటాయించామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. జిల్లా యంత్రాగం ఆద్వర్యంలో జిల్లా కేంద్రం, వివిధ ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగుతో లాభాలు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు వివరిస్తూ.. కరపత్రాలు సిద్ధం చేసి పంపిణీ చేయించామని, మండలంలో ఇప్పటికే సాగు చేసిన రైతులతో సమావేశాల్లో మాట్లాడించి.. అవగాహన కల్పించామని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేటకు మన జిల్లా నుంచి గత నెల 19వ తేదీన ఆయిల్ పామ్ సాగు, ఫ్యాక్టరీ సందర్శనకు సుమారు 50 మంది రైతులను పంపించామని, సందర్శన అనంతరం ఆ రైతులు సాగుపై సంతృప్తి వ్యక్తం చేయడం తోపాటు ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు.ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు తక్కువ ఉంటుందని తెలిపారు. పంట విక్రయించేందుకు ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, కార్యక్రమంలో , మండల వ్యవసాయ అధికారి అనూష ఫోన్ అఖిల , ఉద్యానవన అధికారులు రైతులు పాల్గొన్నారు.

## మల్లెపల్లి లో విద్యుత్ అధికారుల పల్లె బాట

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం మల్లేపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం దిశగా విద్యుత్ అధికారులు మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజాబాట చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తెలుసుకున్న అధికారులు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు జేవో ఆంజనేయులు , సబ్ ఇంజనీర్ కార్తీక్, లైన్ ఇన్స్పెక్టర్ డికె లక్ష్మణ్ , లైన్ మెన్ రెవెల్లి శ్రీనివాస్ , అసిస్టెంట్ లైన్ మెన్ కుమార స్వామి, సాయి , రాజయ్య గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిన పుట్ట మధు




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బీఆరెస్ కౌన్సిలర్ అభ్యర్థులను మంథని బీఆరెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ మంగళవారం ప్రకటించారు. బీఆరెస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి 13 మంది అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు.1వ వార్డు – గంధం ఆంజనేయులు, 2వ వార్డు – ఆరెపల్లి కుమార్, 3వ వార్డు – మాచీడి రాజుగౌడ్, 4వ వార్డు – బడికల లావణ్య శ్రీనివాస్, 5వ వార్డు – అంబటి నర్సింగ్, 6వ వార్డు – కాయితీ జ్యోతి సమ్మయ్య, 7వ వార్డు – మంథని సంధ్య హరీష్, 8వ వార్డు – కొత్త పద్మ, 9వ వార్డు – దాసరి పుష్ప మల్లేష్, 10వ వార్డు – బండారి సమ్మయ్య ,11వ వార్డు – పుప్పాల తిరుపతి ,12వ వార్డు – పూదరి లావణ్య సాగర్,13వ వార్డు – మంథని విజయ్ కుమార్ లకు మంగళవారం పుట్ట మధు బీఫాంలో అందజేశారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన చిప్ప పుష్పలత కు రూ.2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. పుష్పలత నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మంగళవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటి పర్యటన

## కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్



**మంథని, (జనంసాక్షి) :** సమస్యల గుర్తించి వాటిని, పరిష్కారం కోసమే ఇంటింటి పర్యటన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 12వ వార్డులో మంగళవారం ఉదయం సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఇంటింటి పర్యటన చేపట్టి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం, తాగు నీరు, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి, పరిష్కారాలకు ప్రాధాన్య క్రమం రూపొందిస్తామని తెలిపారు. ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోడిశెల లింగస్వామి, తూటి రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మంథని మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి కన్నుమూత



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామ్ రెడ్డి (79) మంగళవారం ఉదయం ఏడు గంటలకు అనారోగ్య కారణాల వల్ల హైదరాబాదులో కన్నుమూ శారు. ఆయన స్వగ్రామం మంథని నియోజకవర్గం పరిధిలోని ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్, ముత్తారం ఎంపీపీగా పదవులు నిర్వహించారు. 1994లో తెలుగుదేశం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఐదెండ్లు ఎమ్మెల్యే గా బాధ్యతలు నిర్వహించి, ప్రజల మనిషిగా.. రైతు పక్షపాతిగా రైతు నాయకుడిగా పేరొందారు. ఆయన మృతి మంథని నియోజక వర్గ ప్రజలకు తీరని లోటు గా చెప్పక తప్పదు. మంచితనానికి మానవత్వానికి మారుపేరుగా నిలిచిన రామ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మంథని నియోజకవర్గంలోని పలు పార్టీల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు దుఃఖంతో కూడిన హృదయాలతో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజీనామా




**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**సిరిసిల్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బండారి శ్యాం బిఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేశారు.సిరిసిల్ల మున్సిపల్ 10వ వార్డుకు బిఆర్ఎస్ టికెట్ కోసం ఆశించినా పార్టీలోని దడిదల శ్రావణ్ రావు తో పాటు మరికొంతమంది కలిసి టికెట్ ఇవ్వకుండా చేశారని ఆయన ఆరోపించారు. 17 ఏళ్ల పాటు బి.ఆర్.ఎస్ పార్టీ కోసం ఎల్లప్పుడూ నమ్మకంగా పని చేశానని, నమ్మక ద్రోహం చేశారంటూ శ్యాం ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆలోచించి కార్యకర్తలు నాలాంటి నాయకులు పార్టీలో నుంచి బయటకు వెళ్లకుండా ఉండాలంటే బి ఆర్ ఎస్ పార్టీలో నమ్మకద్రోహం చేస్తున్న కొంతమంది నాయక ముఠాను పక్కకు పెట్టాలని లేనట్లయితే పార్టీ మనుగడ కష్టమని ఆయన పేర్కొన్నారు.

## ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ను సన్మానించిన సర్పంచ్ పాలకవర్గం

**ముస్తాబాద్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల తేర్లుమంది గ్రామ సర్పంచ్ బైతి దుర్గవ్వ నవీన్ ఆధ్వర్యంలో పోతుగల్ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ గారిని నూతన పాలకవర్గం శాలువతో సత్కరించడం జరిగింది. కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతి బాధాకరం

## సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి మృతి చెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతిపై ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 1970లో ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా కొనసాగుతూనే ఎంపీపీగా ఎన్నికయ్యారని, అటు తర్వాత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావును ఓడించి ఎమ్మెల్యేగా విజయం సాధించారన్నారు. ఎమ్మెల్యేగా ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. పేదల, రైతుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్న రాంరెడ్డి ప్రజల మదిలో ఉన్నారన్నారు. ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడంలో ఆయన కృషి మరువలేనిదని అన్నారు. చందుపట్ల రాంరెడ్డి మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని, ఆయన కుటుంబసభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# మల్లారెడ్డిపేట సర్పంచ్ వార్డు నెంబర్ల సన్మానం



**గంభీరావుపేట ఫిబ్రవరి 3 (జనం సాక్షి);** గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ తోపాటు యాదవ వార్డు సభ్యులను అఖిలభారత యాదవ మహాసభ గంభీరావుపెట్ మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఘనంగా శనివారం సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఎదగాలని ఐకమత్యంగా ఉండాలని కోరారు కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మామిళ్ల రాజు యాదవ్ బురవేణి రాజు యాదవ్ ఎక్కల దేవి చంద్రం యాదవ్ యాదవ సంఘం మల్లారెడ్డిపేట అధ్యక్షులు బండ దేవరాజు యాదవ్ వార్డు మెంబర్లు మౌనిక చేకూటి పెద్ద అంజయ్య శ్రవణ్ గౌడుగు దేవయ్యగుడికడి శ్రీకాంత్ కొమురయ్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిలో లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

## 16,000 విలువైన మైక్ సెట్ అందజేత




**పిట్లం ఫిబ్రవరి 03(జనం సాక్షి)** పిట్లం మండల పరిధిలోని విద్యాభివృద్ధికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని మండల విద్యాధికారి దేవి సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారాయణ 16000 విలువ చేసే మైక్ సెట్ సౌండ్ సిస్టమ్ అందజేశారు. ఎంఈఓ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశా లలో చదువుతున్న విద్యార్థులు అభ్యున్నతికి లయన్స్ క్లబ్ ఎంతోగానో తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు అంకితభావంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రధానోపాధ్యారాలు సరిత, లయన్స్ క్లబ్ రిజైన్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, డిసి లు లక్ష్మీనారాయణ, కిషన్, కార్యదర్శి బాలు, సభ్యులు రాజు, చంద్రశేఖర్, సంతోష్, ఉపాధ్యాయులు రమణ రావు, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విబిజి రాంజీ ఉపాధి హామీ పనులు ప్రారంభం



**సదా శివనగర్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)** సదాశివనగర్ మండలం వజ్జపల్లి తండాలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ సంధ్య -విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో గతంలో100 రోజులు పని దినాలు కల్పించేది కానీ ప్రభుత్వం కొన్ని స్వల్ప మార్పులు చేస్తూ ఉపాధి హామీ పనులను 125 రోజులకు పొడిగించారు.గ్రామ పంచాయ తీలోని ప్రతి ఒక్క జాబ్ కార్డ్ కలిగిన కూలీలు పనులను చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్,సీనియర్ మేట్ పీర్యా,నాయకులు కపుర్య,భోజ్య, మోతిరం,పుల్యా,మోహన్ సింగ్,మంగ్యా,మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కళ్లల్లో వెలుగులు నింపడమే ప్రధానమంత్రి మోడీ లక్ష్యం




## ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో కోడె రమేష్

**గంభీరావుపేట ఫిబ్రవరి 3 (జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ గ్యాస్ శ్రీరామ ఏజెన్సీ ద్వారా గంభీరావుపేట పట్టణంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ ,( బుడ్డి స్టవ్ రెగ్యులేటర్ ) 60 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లు గారి పద్మ హాజరై ఆమె మాట్లాడుతూ కట్టెల పొయ్యిలతో కళ్ళలో నుండి నీరు కారడంతో అనేక అనారోగ్యం సమస్యలు వచ్చేవి దీనిని దృష్టిలో పెట్టుకొని ఆడ తల్లులపై దయవుంచి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నటువంటి నరేంద్ర మోడీ కి మా గ్రామ మహిళల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో గల ఆడతల్లిన కళ్ళలో వెలుగులు నింపడానికి మరియు ఆరోగ్యాన్ని కాపాడడానికి శివరాత్రి 25లక్షల మహిళలకు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఇవ్వడానికి శ్రీకారం చుట్టారు కావున అర్హులైన వారందరూ సకాలంలో సంబంధిత ధ్రువపత్రాలను శ్రీరామ గ్యాస్ ఏజెన్సీ వారికి అందించి బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పొందవలసిందిగా కోరుతూ ప్రతి గ్యాస్ బుడ్డి పై 300 రూపాయల సబ్సిడీనీ ఇవ్వడంతో పాటు సంవత్సరానికి 12 గ్యాస్ సిలిండర్లను అందిస్తున్న భారతదేశ బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ కి భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరఫున మరియు గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం లబ్ధిదారులు ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మరియు వార్డు సభ్యులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మరియు జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ పత్తి స్వామి కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ్ శ్రీనివాస్ చారి ఎల్లం రాజు తిరుపతి నాయకులు పాల్గొన్నారు

# బాగాచదువుకో మిషన్ టెన్త్ క్లాస్ 2.2 కోట్లు నగదు బహుమతి పొందండి




**సదాశివ నగర్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)** మండలంలోని పద్మాజీ వాడి, కలవరాలు, ఉత్నూ రు , తుక్కు జి వాడి ,ప్రోత్సహించే చొరవ లో భాగంగా, ౼ాష్ట్రతీతితీజీఎ ఒతిటవ ఎనిబబీతీజీనిఈవ " ఓతిబబతినీని 10బిష్ట్ర అశ్రీజీబబ" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను సర్పంచ్ లోకోటి సుబ్బారావు, క్యామ నరేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లో కోటి సుబ్బారావు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను పెంపొందించడానికి ౼ాష్ట్రతీతితీజీఎ ఒతిటవ ఎనిబబీతీజీనిఈవ చేస్తున్న కృషిని అభినందించారు. సామాజిక పరివర్తనకు విద్య కీలకమని, ఇటువంటి కార్యక్రమాలు అర్హులైన విద్యార్థులకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తాయని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు పంపిణీ చేయనున్నారు. రివార్డులలో ఇవి ఉన్నాయి:రాష్ట్ర టాపర్ కు రూ .5 లక్షలు.- రెండవ స్థానానికి రూ.3 లక్షలు.- ప్రతి జిల్లా టాపర్కు రూ.2 లక్షలు.- 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టాపర్లకు రూ.లక్ష- 612 మండల టాపర్లలో ఒక్కొక్కరికి రూ.10,000రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లోకోటి సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మావజి వాడి , కల్వరాల్, తుక్కు జి వాడి ఉత్తనూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి లోకోటి సుబ్బా రావు సర్పంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ డికొండ రామాంజ నేయులు , ఉగ్గిర గంగాధర్ ఎక్స్ సర్పంచ్ తిమ్మాజి వాడి , ఏరియా మేనేజర్ సంగమేశ్వర్, సిండే మనోజ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ చేసే అభ్యర్థులకు బీఫామ్ లు అందజేసిన షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (జనం సాక్షి)** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలు: అభ్యర్థులకు బీ-ఫామ్ లు అందజేసిన షబ్బీర్ అలీ డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్,కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కలిసి పార్టీ తరపున బీ-ఫామ్ లను అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. అభ్యర్థులందరూ విభేదాలను పక్కన పెట్టి, ఒకే తాటిపైకి వచ్చి సమిష్టి కృషితో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని, ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ విజయం దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.వార్డుల వారీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా 1వ వార్డ్ గడ్డమీది రాని మహేష్,2వ వార్డ్ ధరావత్ మోతిలాల్,3వ వార్డ్ మసూద్ అలీ,4వ వార్డ్ షేక్ జావిద్,5వ వార్డ్ తహసీన్ ఉన్నిసా,6వ వార్డ్ నీట్టు గంగాధర్,7వ వార్డ్ నర్సోల్ల శిరీష మహేష్,8వ వార్డ్ గంప ప్రసాద్,9వ వార్డ్ వనిత ఉర్దొండ రవి,10వ వార్డ్ నీలం కళావతి రమేష్11వ వార్డ్ బండారి లావణ్య రాజిరెడ్డి,12వ వార్డ్ ధర్పల్లి రజిత మధు,13వ వార్డ్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు,14 వ వార్డ్ రామ్ శెట్టి ఆర్షిత భూపతి,15వ వార్డ్ వనిత సూరోజ్ రామ్మోహన్,16వ వార్డ్ చాట దీక్షిత వంశీ,17వ వార్డ్ ఆకుల కృష్ణ వివేక్, 18వ వార్డ్ పుట్నాల శ్రీనివాస్,19గుడుగుల సవిత శ్రీనివాస్,20వ వార్డ్ కళ్లెం సావిత్రి సత్యం,21వ వార్డ్ తాటి లావణ్య ప్రసాద్,22వ వార్డ్ ఆఫీసు సుల్తానా సిద్ధిక్,23వ వార్డ్ సుల్తానా బేగం యూనిస్,24,వ వార్డ్ మహమ్మద్ అబ్దుల్ వాజిద్,25వ వార్డ్ పద్మ రామ్ కుమార్ గౌడ్,26,వ వార్డ్ పోదర్ల రాజు,27వ వార్డ్ ముదాం ప్రముఖ నవీన్ 28వ వార్డ్ మహమ్మద్ జమీరుద్దీన్,29వ వార్డ్ మహమ్మద్ అంజద్,30వ వార్డ్ సహిం ఫాతిమా మజీద్,31వ వార్డ్ పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్,32వ వార్డ్ అఖిల గ్యార సాయిలు,33,వ వార్డ్ ముప్పారపు ఆనంద్.34వ వార్డ్ మమత చంద్రశేఖర్,35వ వార్డ్ నెట్టు వినోద వెంకట్రావు 36వ వార్డ్ పంపరి శ్రీనివాస్,37వ వార్డ్ నీట్టు కృష్ణ మోహన్ రావు,38వ వార్డ్ రంగ మాధవి రమేష్ గౌడ్,39వ వార్డ్ జూలూరి సుధాకర్,40,వవార్డ్ జమాల్పురి కైరిక సుభాషిని సుధాకర్, 41వ వార్డ్ కాళ్ల రాజమణి గణేష్,42వ వార్డ్ కుబ్రా ఫాతిమా అతీక్,43వ వార్డ్ సోమన్న గారి రాజు,44,వ వార్డ్ పార్శి సరిత ధనుంజయ్,45వ వార్డ్ ఆకుల అభిమన్యు,46వ వార్డ్ కోయల్కర్ కన్నయ్య, 47వ వార్డ్ మెట్టు స్నేహ రాజ్ కిషోర్,48వ వార్డ్ ఫెరోస్ సుల్తానా అన్వర్, 49వ వార్డ్ మహమ్మద్ ఇసాక్ షేరు,ఈ కార్యక్రమంలో టిపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, టీ పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్లరాజు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల కాలపరిమితి ముగిసింది



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ తరపున ఓసిపి.5, ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ గబాలేకు మెమోరండం సమర్పించిన అనంతరం యాదగిరి సత్తయ్య అధ్యక్షులు, యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ తేది 27.12.2025 వరకు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిసిందని సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పూర్తిస్థాయిలో వైఫల్యం చెందాయని ఆరోపించినారు, ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా సింగరేణి యాజమాన్యానికి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను,పరిశ్రమ ప్రగతికి ఆటంకం కలిగించారని ప్రభుత్వ యాజమాన్య ద్వంద వైఖరికి పూర్తిస్థాయిలో హక్కులను తాకట్టు పెట్టి నిధుల దుర్వినియోగానికి వద్దాసు పలికిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఖరిని సింగరేణి కార్మికులు గమనించాలని కోరినారు. జాతీయ సంపదను భూగర్భం నుండి తీయుటకు ఎదుర్కోవలసిన సవాళ్లను,సమస్యలను పట్టించుకోకుండా పైరవీలకే ప్రాధాన్యత కల్పించిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సమస్యలు అనేకం పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ ప్రగతి వైపు నడిపించడానికి అన్ని కమిటీలలో మైన్స్, సేఫ్టీ, రిపోర్ట్ మెంటల్, క్యాంటీన్, టెంపుల్, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, స్ట్రక్చరల్, కల్చరల్ కమిటీ, స్పోర్ట్స్ కమిటీ, క్లబ్ కమిటీలలో అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమం పల్లె శ్రీనివాస్ పిట్ కార్యదర్శి ఆధ్వర్యంలో కల్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగినది .కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్ సెంట్రల్ ట్రెజరర్ మేడ రామ్మూర్తి జాయింట్ సెక్రెటరీ, నీలం శ్రీనివాస్ పోరండ్ల వెంకటేశం, సత్తు సుధాకర్, సల్వాజి మనోహర్రావు, ఆకుల వీరేశం,నరెడ్ల వెంకటేశ్వర్లు, పుప్పాల నాగేంద్ర ప్రసాద్, పల్లె రవి, నాగ అనిల్ సాగర్, గోద రమేష్, కుమార్, కొండ్ర ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మున్సిపల్ అభ్యర్థులు గతంలో బీఆర్ఎస్ వారే



### బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్
### బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్

**బోధన్, ఫిబ్రవరి 3 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ పార్టీ పేరుతో మున్సిపల్ ఎన్నికల బరిలో ఉంటున్న నాయకులు గతంలో బీఆర్ఎస్ నుండి గెలిచిన వారే అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అయితే కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడడం సిగ్గుచేటని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఆరోపించారు. మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులను మభ్యపెట్టి పార్టీలో చేర్చుకొని కాంగ్రెస్ పార్టీ బి ఫారం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు సరైన గౌరవం లేదని విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. కాంగ్రెస్ నాయకులు గుంట నక్కలుగా వ్యవహరిస్తున్నారని, అధికారం చేజిక్కించుకునేందుకు బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం. బిఆర్ఎస్ హయంలో వచ్చిన పనులకే శంకుస్థాపన చేయడం జరుగుతుందని, ఎమ్మెల్యే అయినప్పటి నుండి బోధన్ ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. జూటా మాటలు నమ్మి మోసపోకుండా ప్రజలు ఓటు అనే ఆయుధంతో రానున్న మున్సిపల్ ఎన్నికలలో సమాధానం చెప్పాలని షకీల్ ఆమెర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయేషా ఫాతిమా, బోధన్ పట్టణ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్, మండల అధ్యక్షులు సంజీవ్, వాటి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పార్టీ గుర్తుతో పోటీ చేసే అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే బీఫారం అందించారు.

## ప్రజల మధ్య ఉన్నవారికి అన్యాయం



**ఆర్మూర్, ఫిబ్రవరి 3(జనంసాక్షి):**వార్డులో నిత్యం పని చేసే అభ్యర్థులకు కాకుండా సర్వే పేరిట మోసగించి,అన్వరులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని పార్టీ అభ్యర్థులు విజయ్ అగర్వాల్,పూల నర్సయ్య,వనం శేఖర్,తలారి రాజలక్ష్మి ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ప్రజల మధ్య ఉన్నవారికి అన్యాయం జరిగిందని చెప్పారు.స్థిర నివాసం లేనివారికి,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి టికెట్ అప్పగించారన్నారు.బీఫామ్ పార్టీలో ఉన్న వారికి కాకుండా కొత్తవారికి ఇచ్చారని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా తమ పోటీ చేస్తామని వార్డు ప్రజలు మాపై నమ్మకం ఉంచాలని కోరారు. వార్డు ప్రజల కొరకు అనునిత్యం పాటుపడే తమకు అండగా నిలవాలని చెప్పారు.పార్టీ కోసం పనిచేసిన వారికి వినయ్ రెడ్డి మొండి చేయి చూపెట్టారన్నారు.సర్వేలో తమ పేర్లు ఉంటే, బీఫాంలు అమ్ముకున్నారని వారు ప్రధానంగా ఆరోపించారు.

## అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్ అందించిన సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి



**ముస్తాబాద్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంగ న్వాడి కేంద్రం లో ఎస్సీ కాలనీలో చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. చిన్నారుల విద్య కోసం పంచాయతీ పాలక వర్గం కట్టుబడి ఉంది. చిన్నారులకు యూనిఫామ్ వల్ల క్రమశిక్షణలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, అందరూ టీచర్ పాల్గొన్నారు

## నేడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటన



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (జనంసాక్షి)మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో నేడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు భాజపా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు నాంపల్లి గుట్ట వద్ద కార్యకర్తలు స్వాగతం పలుకుతారని,తిప్పాపూర్ లో పార్టీ ద్వారా పోటీ చేస్తున్న అభ్యర్తులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని, మధ్యాన్నం 1గంటలకు అంజని నగర్లో,అమరవీరుల స్థూపం వద్ద స్ట్రీట్ కార్నర్ సమావేశాలు ఉంటాయన్నారు.

# కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 16 వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త గిరెడ్డి శివారెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సమక్షంలో బారాస పార్టీలో చేరారు. 16 వార్డు టిఆర్ఎస్ అభ్యర్థిగా దుబాయ్ శీను సతీమణికి టికెట్ ఇవ్వడంతో ఆయనను గెలిపించడానికి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. తెలంగాణకు కెసిఆర్ పాలన్నీ శ్రీరామ రక్షని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి కాలభైరవ స్వామి ఆలయ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా దుబాయ్ శీను ఉప్పల్వాయి ఉపసర్పంచ్ పర్వారెడ్డి శ్రీరాములు ఆకుల ప్రశాంత్ గోకుల్ తండా లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 12న సింగరేణి లో సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి
### సింగరేణి కార్మికులకు జేఏసీ కార్మిక సంఘాల పిలుపు



**గోదావరిఖని, జనంసాక్షి :**ప్రమాదం లో సింగరేణి మనుగడ.. కార్మికుల హక్కుల కు భంగం.. సింగరేణి సంస్థ లో రాజకీయ జోక్యమే ప్రధాన కారణం.. నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కొరకు. సింగరేణిలో దేశవ్యాప్తంగా ఈనెల 12న సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సమావేశంలో కార్మికులకు పిలుపునిచ్చిన అన్ని కార్మిక సంఘం నాయకులు. ఈ సమావేశంలో ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు టిబిజికెఎస్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ధర్మపురి, మంద నర్సింగరావు, మాదాసు రాంమూర్తి లతో పాటు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, జీగురు రవిందర్, కే.సదానందం, టి.రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి చేసిన సేవలు మరువలేనివి
### సంతాపం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మాజీ ఎమ్మెల్యే(1994-1999) చందుపట్ల రాంరెడ్డి మరణం విచారకరం అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సర్పంచిగా, ఎంపీపీ గా, శాసనసభ్యునిగా ఆయన మంథని నియోజకవర్గానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. వారి కుటుంబ సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులారా.. బీ అలర్ట్

**ముస్తాబాద్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే ఉద్యోగం ఊడినట్లే ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదుప్రచార ఫోటోలో ఒక్క ఫోటో దొరికిన ఇంతే సంగతులు.మున్సిపల్ ఎన్నికల ప్రచారం రెండు రోజుల్లో జోరందుకొంటుంది. ఈ సమయంలో, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల సభల్లో, ప్రచారాల్లో పాల్గొంటున్నారా వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ఫలానా పార్టీకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారా అయితే, తస్మాత్ జాగ్రత్త! మీ ఉద్యోగం ప్రమాదంలో పడినట్లే! పుర పోరు నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం టి ఎస్ ఈ సి ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే, వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది.



## చదువుకో తెలంగాణ పోస్టర్ను ఆవిష్కరించిన ఎంఈఓ



**కథలాపూర్, ఫిబ్రవరి 3(జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారిని చదువుపై మరింత శ్రద్ధ పెట్టేలా ప్రోత్సహించి మరియు వారి లక్ష్యాలను సాధించే దిశగా మార్గనిర్దేశం చేసేందుకు సహకరించే గొప్ప కార్యక్రమనీ అయిన "చదువుకో తెలంగాణ" పోస్టర్ ను జగితాల్ జిల్లా సిరికొండ గ్రామం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఒ ఎం ఈ ఓ శ్రీనివాస్ సర్ చెప్పడం జరిగిందికోరుట్ల బ్రాంచ్

## బిజెపి అభ్యర్థులకు బీఫాంల అందజేత



**మంథని, (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ నుండి 13 వార్డులకు గాను 12 మంది అభ్యర్థులు మంథని మున్సిపల్ ఎలక్షన్ ఇంచార్జ్ కొయ్యల హేమాజీ, జిల్లా కన్వీనర్ శంకర్ గౌడ్ సమక్షంలో బి ఫామ్ లు మంథని మున్సిపల్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఏడో వార్డు మినహా మిగిలిన 12 వార్డుల్లో బిజెపి పార్టీ తమ అభ్యర్థులను బరిలో నిలిపారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ మంథని మున్సిపల్ ఎలక్షన్ కన్వీనర్ కొండపాక బోగోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మృతి పట్లగ్భ్రాంతి వ్యక్తం చేసిన కవిత



**మంథని, (జనంసాక్షి) :** మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రామ్ రెడ్డి మృతిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. మంథని ఎమ్మెల్యేగా, ముత్తారం మండల పరిషత్ అధ్యక్షుడిగా, ఖమ్మంపల్లి సర్పంచ్ గా సుదీర్ఘ కాలం ఆయన ప్రజలకు సేవలు అందించాలని.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో సైతం రామ్ రెడ్డి కీలకంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, శోఖార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేసిన నాగేపల్లి సర్పంచ్



**మంథని, (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగెపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కమంగళవార ఈ సందర్భంగా నాగెపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి కి ప్రత్యేక వినతి పత్రం అందజేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగెపల్లి మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్, తాటి శ్రీనివాస్ ,కొండవేన ప్రభాకర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డివిజన్లలో సమావేశాలు



**గోదావరిఖని, జనంసాక్షి :**రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుతినగర్ (60వ డివిజన్) , విఠల్ నగర్ (12వ డివిజన) లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్స్ సమావేశాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఎన్నికల కోడ్‌ను పాటించాలి, గొడవలు, సోషల్ మీడియా లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, సందేశాలు చేయడం, వ్యక్తిగత దుషణలు, అక్రమ, అసత్య ప్రచారం చేయరాదని సూచించారు. ప్రభుత్వం కార్యాలయాలకు, దేవాలయాలకు, మసీద్ లకు ఎలాంటి వాల్ పోస్టర్స్ అంటించడం, వాల్ రైటింగ్ రాయడం చట్టరీత్యా నేరం, కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. మీ డివిజన్ పరిధిలో ప్రైవేట్ ఇంటి గోడలపై ప్రచారం కి సంబంధించిన వాల్ పోస్టర్స్ అంటించడం, వాల్ రైటింగ్ రాయడం చేస్తే ఇంటి యజమాని అనుమతి తీసుకోవాలి.ప్రచారం 6:00 బినీ రాత్రి 10:00 గంటలకు ముగించాలి. మైక్ ఉపయోగిస్తే తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి.ప్రచారం చేసే సమయంలో ర్యాలీ లకు ముందస్తు అనుమతి తీసుకోవాలి. ర్యాలీ సమయం తెలిపినచో అందరూ అభ్యర్థులకు అవకాశం కల్పించేలా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనియా సంఘటనలకు తావులేకుండా భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల కు 100మీటర్లు దూరం లో ఉండాలి, కేంద్రం వద్ద కండువాలు ధరించి ప్రచారం చేయకూడదు. గుంపులు గుంపులుగా ఉండకూడదు. ఓటు వేయడానికి వెళ్లే సమయంలో మొబైల్ ఫోన్ పోలింగ్ కేంద్రం లోకి తీసుకెళ్ల కూడదు. ఓడిపోయిన, గెలిచిన అభ్యర్థులు, వారి అనుచరులుఎవరిని కించపరిచే విధంగా, అసభ్యకరంగా మాట్లాడకూడదు. ప్రజలు గెలిపించి ఇచ్చిన అవకాశంను ప్రజా సమస్యల గురించి, అభివృద్ధి గురించి అందరితో కలిసి పనిచేయాలి అన్నారు.ఫిబ్రవరి 16వ తేదీ వరకు ఎన్నికలు కోడ్ ఉంటుంది కనుక ఎలాంటి విజయోత్సవ ర్యాలీ లు టపాకాయలు కాల్చడం చేయకూడదు. ప్రతి ఒక అభ్యర్థి వారి వారి అనుచరులకు ముందస్తు ఆదేశాలు, హెచ్చరికలు చేస్తూ, వారిని గమనిస్తూ ఉండాలి అని ఎవరైనా అనుచరులు ఎన్నికల నియమాల ఉల్లంఘనలకు పాల్పడితే, అభ్యర్థుల పై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎలాంటి సమస్యలు ఎదురైన వెంటనే పోలీస్ కు, ఎన్నికల అధికరులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఎన్నికలు శాంతియుతంగా నిర్భయంగా, నిబద్దత తో నిర్వహించేలా, ప్రజలు అభ్యర్థులు పోలీస్ సహకరించగలరు ఎన్నికల నిర్వహణ కి అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ డివిజన్ మీటింగ్‌లో ఎస్ఐ రమేష్, అనూష, స్థానిక కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు, క్రైమ్ సిబ్బంది, బ్లూ క్లోట్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి సమూల నిర్మూలనకు ఆపరేషన్ కవచ్

**రవాణాదారుడి అరెస్ట్ : కిలో గంజాయి స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన బోధన్ ఎసిపి శ్రీనివాస్**



బోధన్, ఫిబ్రవరి 3 ( జనంసాక్షి ) : బోధన్ పోలీసు డివిజన్ పరిధిలో గంజాయి సమూల నిర్మూలనకు ఆపరేషన్ కవచ్ ప్రారంభించడం జరుగుతుందని గంజాయి రవాణా చేసిన, గంజాయి సేవించిన వారిపై ఉక్కుపాదం మోపుతామని బోధన్ ఎసిపి శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం గంజాయి రవాణా చేస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి కిలో గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అయితే అతనితోపాటు ఆయన తండ్రి అష్రఫ్ ఉద్దీన్ ఫైటర్ సైతం గంజాయిని నాందేడ్ కు చెందిన ఫెరోజ్, షేక్ మాజిద్ ల నుండి కొనుగోలు చూసి ఇక్కడ విక్రయించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు అష్రఫ్ అలీని అదుపులోకి తీసుకొని 25వేలు విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మిగతా ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. అయితే గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు బోధన్ డివిజన్ పరిధిలో ప్రత్యేక బృందాలతో ఆపరేషన్ కవచ్ ను అమలు చేయడం జరుగుతుందన్నారు. గంజాయి రవాణా, గంజాయి సేవించిన వారి వివరాలను పోలీసులకు సమాచారం అందిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎస్ఐ భాస్కర్ చారి, కే రవి, ఎస్ శ్రీనివాస్, ఎ సాయికుమార్ పీసీలకు జిల్లా సిపి అభినందనలు తెలపడంతో పాటు రివార్డు సైతం అందించడం జరుగుతుందని ఏసిపి శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ సిఐ వెంకట నారాయణ పట్టణ ఎస్సై భాస్కరా చారి తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర ఆలయ త్రికుట కమిటీ అధ్యక్షునిగా పందిరి నాగరాజు

**మల్లాపూర్, ఫిబ్రవరి03 (జనంసాక్షి)** మండలంలోని వాల్గొండ గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర త్రికుట ఆలయ నూతన కమిటీ గురించి మేము అనగా మా ఊరిలో ఉన్న అన్ని కులాల వారు వారి వారి యొక్క కులము నుండి మెజార్టీ కులం అయితే ఇద్దరు సభ్యులను, మైనార్టీ కులం అయితే ఒక్క సభ్యుని వారి వారి యొక్క కుల పెద్దమనిషి ఆధ్వర్యంలో కుల సభ్యులందరూ కలిసి ఎన్నుకొని, ఎన్నికైన ( సభ్యులను, సభ్యుడిని) నేరుగా గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) కి అప్పగించగా ఆ యొక్క గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) ఆధ్వర్యంలో అన్ని కులాల సభ్యులందరినీ ఆలయ కమిటీ సభ్యులుగా ఏర్పర్చి ఆ యొక్క ఆలయ కమిటీకి చైర్మన్ ను ఎన్నుకొని ఆ తరువాత ఆలయ కమిటీ బాధ్యతలను చైర్మన్ కు అప్పగించాలని చెప్పగా శ్రీ రామలింగేశ్వర త్రికుట ఆలయ కమిటీ సభ్యులందరం కలిసి ఆలయ కమిటీ చైర్మన్ గా శ్రీ పందిరి నాగరాజును ఎన్నుకోవడం జరిగింది, అలాగే ఆయన ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరం కలిసి వైస్ చైర్మన్లుగా సభవత్ బిక్య నాయక్, బొర్రగళ్ల రవి, కొప్పుల నర్సయ్య,



ప్రధాన కార్యదర్శులుగా,చిన్న జమల్, గడ్డం మహీందర్, కోశాధికారిగా,బండి రాజు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్,బొల్లారపు మురళి, కార్యదర్శులుగా,పడకంటి వెంకటేష్, పాతర్ల రఘు ను ఎన్నుకోవడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమం లో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఆర్కే కళాశాలలో జాతీయ అథ్లెటిక్స్ కోచ్ నాగపురి రమేష్‌కి సన్మానం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నేడు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపురి రమేష్ గారికి సన్మానం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి మొట్టమొదటి ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్ ఎందరో గ్రామీణ పేద విద్యార్థులకు కోచ్ గా వ్యవహరించి జాతీయ స్థాయిలో మరియు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ఒలంపిక్స్ మరియు పారాలింపిక్స్ లో పథకాలు సాధించేలా ఎంతో కృషి చేసినందుకు ప్రతిష్టాత్మక ద్రోణాచార్య అవార్డును పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కే కళాశాలకు విచ్చేసి విద్యార్థులను చదువుతోపాటు ఆటలలో నైపుణ్యం ప్రదర్శించాలని తెలియజేశారు. ఆటల ద్వారా ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు మానసిక ఉల్లాసం అంతేకాకుండా వాటి ద్వారా లభించే సర్టిఫికెట్ల ద్వారా భవిష్యత్తులో ఉద్యోగాలకు సైతం ఎంతో పనికి వస్తుందని అందుకని ప్రతి విద్యార్థి తనకు నచ్చిన ఆటల్లో ముందుండాలని అవసరమున్న వారికి తగు సూచనలు చేయడానికి వారు ముందుంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్కే సీఈవో, కామారెడ్డి అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి ప్రాంత విద్యార్థులకు మంచి చదువుతోపాటు ఆటల్లో నైపుణ్యం ఉండేలా ఎంతో కృషి చేస్తున్నామని, నాగపురి రమేష్ ఎంతో స్ఫూర్తిదాయకమని వారు ఆర్కే కళాశాలకు విచ్చేసి విద్యార్థులను ప్రోత్సాహపరిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో వారిని సన్మానించి మేమెంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి కి చెందిన సాయి శ్రేష్ఠ , 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో8 సంవత్సరాల విభాగంలో స్టాండింగ్ లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించినందుకు సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో సీ ఈ వో డాక్టర్ జైపాల్ రెడ్డి, ద్రోణాచార్య అవార్డీ నాగపురి రమేష్, నిజామాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజ గౌడ్, అతలిటిక్స్ కోచ్ శివ, సాయి కృష్ణ, ప్రిన్సిపల్స్ నవీన్, గోవర్ధన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మనోచైతన్య శ్రీనివాస్‌కు డాక్టరేట్ పురస్కారం



**గోదావరిఖని, జనంసాక్షి :**మనోచైతన్యలో గత 25 సంవత్సరలుగా ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న నీరుకుళ్ళ శ్రీనివాస్ కు ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ అసోసియేట్ విత్ అమెరికన్ విసుడం పీస్ ఎడ్యుకేషన్ అకాడమి తమిళనాడులోని హోసూర్ లో గౌరవ డాక్టరేట్ సోషల్ వర్క్ ప్రధానం చేశారు. మనోచైతన్య విద్యార్థులకు గత 25 సంవత్సరలుగా వారిలోని నైపుణ్యలను అభివృద్ధి పరచడం జరిగింది. మండలస్థాయి నుండి అంతర్జాతీయస్థాయిలో డాన్స్ మ్యూజిక్ తదితర రంగాలలో వారి ప్రతిభను ప్రదర్శించి ఎన్నో బహుమతులు సాధించడం జరిగింది. దేశ విదేశాల నుండి 16దేశాలలో మనదేశం ప్రతిభను ప్రదర్శించడం జరిగింది. వీటితో పాటు తదితర రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడం జరిగింది. రాష్ట్రపతి అవార్డులు కుడా మనోచైతన్యకు దక్కించడం జరిగింది. ఎన్నో కష్టానష్టాలను ఎదురుకొని వారిని మాములు స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు విద్యార్థులను తీసుకెళ్లడం జరిగింది. ఐపీఎస్, ఐఏఎస్, ఎమ్మెల్యే, ఎంపీ, ముఖ్యమంత్రి,రాష్ట్రపతి తదితర ముఖ్య అతిథులు నుంచి ప్రశంసలు అందుకున్నారు. మనోచైతన్య స్కూలుకి ఎన్నో సేవలు చేసిన శ్రీనివాస్ కు డాక్టరేట్ రావడం చాలా ఆనందంగా ఉందని, తాను మరెన్నో విజయాలను సాదించాలని కోరుకుంటున్నాను.

# ఈనెల 8న నవాబుపేటలో శ్రీయాలాల మల్లికార్జున స్వామి జాతర

## 7న జోగుఎత్తుట,బండ్లు తిరుగుట

**చిగురుమామిడి ఫిబ్రవరి3 (జనంసాక్షి) :**మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా పేరుగాంచిన మండలంలోని నవాబుపేట గ్రామంలో ఈనెల 8న ఆదివారం శ్రీయాలాల మల్లికార్జున స్వామి జాతరను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు శ్రీ రాజరాజేశ్వర యాదవ సంఘం అధ్యక్షులు పోతరవేణి నరసయ్య యాదవ్ తెలిపారు.మంగళవారం వారు మాట్లాడుతూ మల్లికార్జున స్వామి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ఈనెల 7న శనివారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని,జోగు ఎత్తుట సాయంత్రం బండ్లు తిరుగుట తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు.8న స్వామివారి కళ్యాణం పెద్దపట్నం, అగ్నిగుండాలు,భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సదుపాయం,నీడ,విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాలతోపాటు, హుస్నాబాద్, కోహెడ మండలాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీమల్లికార్జున స్వామి జాతరను విజయవంతం చేయాలని యాదవులు కోరారు.ప్రతి సంవత్సరం శ్రీయాలాల మల్లికార్జున స్వామి జాతర విజయవంతానికి సహకరిస్తున్న భక్తులకు వారు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ఉపాధ్యక్షులు మర్రి రాజయ్య, కార్యదర్శి ఆసరా సంజీవ్,కోశాధికారి మర్రి నరేందర్, సంఘం డైరెక్టర్లు మర్రి ఐలేష్, తోట్ల తిరుమల,పోతరవేణి కనకవ్వ, సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సమ్మక్క జాతర హుండీ ఆదాయం



**శంకరపట్నం ఫిబ్రవరి 3 (జనం సాక్షి):**శంకరపట్నం మండల కేంద్రంలో మినీ మేడారంగా పేరొందిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపును జాతర ఈవో మారుతీ రావు నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచిన హుండీలను మండల కేంద్రంలోని వెలుగు కార్యాల యానికి తీసుకువచ్చారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఎమ్మార్వో కే సురేఖ, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ లు టెంకాయలు కొట్టి లెక్కింపును ప్రారంభించారు. అనంతరం దేవదాయ సేవకుల ద్వారా హుండీలను లెక్కించారు. ఈ లెక్కింపులో హుండీల ద్వారా రూ.9,25,092లక్షలు, టోకెన్ల రూ.6,68,060 లక్షలు, మొత్తంగా రూ.15,93,152 లక్షల ఆదాయం వచ్చినట్లు జాతర చైర్మన్ గుర్రం స్వామి పేర్కొన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ధర్నా



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా వకీలుపల్లి గని ఆవరణలో కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు ధర్నా నిర్వహించారు. మంగళవారం గనిలోని సర్వేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను వీకేపీ ఉద్యోగులతో మాత్రమే భర్తీ చేయాలని కోరారు. కానీ అన్ని ఏరియాల ఉద్యోగులకు అవకాశం కల్పిస్తూ కొత్తగా ఇచ్చిన సర్క్యులర్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. క్యాటగిరిలో పనిచేసే ఉద్యోగులకు సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ప్రమోషన్‌కి వస్తే బేసిక్ ప్రొటెక్షన్ కల్పించాలని, స్టాట్యూటరి శిక్షణ పొందిన ఉద్యోగులకు రికవరీ చేసిన జీతమును వెంటనే చెల్లించాలన్నారు. సత్తుపల్లిలో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను కొత్తగూడెం డివిజన్ వాళ్లతో నింపడానికి సర్కులర్ ఇచ్చిన యాజమాన్యం ఆర్జీ-2లో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను సింగరేణిలోని అన్ని ఏరియాల నుండి నింపడానికి సర్కులర్ ఇవ్వడాన్ని గుర్తింపు సంఘం ఏఐటియుసిగా తీవ్రంగా ఖండిస్తున్నామని, గతంలో మాదిరిగా ఆర్జీ-2 ఏరియాలోని అర్హత గల కార్మికులతోనే భర్తీ చేయాలన్నారు. ఆనంతరం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన మోమోరాండంను గని మేనేజర్ పీ. రవికిరణ్‌కు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్. ప్రకాష్, బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, బీ. అన్నారావు, మామిడి మహేందర్, శ్యాం, అజయ్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## ఐఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ కార్మిక వర్గానికి పిలుపు

**గోదావరిఖని, జనంసాక్షి :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబరు కోడులను రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని కోరుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఐ ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని 2ఏ ఇంక్లైన్ వద్ద కార్మికులను కలుస్తూ సమ్మె ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ×ఐఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ× మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని అన్నారు. వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడులను తీసుకువస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మిక వర్గానికి ఐ కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సమ్మె ప్రచార కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ నరేష్, ఈదునూరి రామకృష్ణ,ఐ రాజేశం, ఎస్ ప్రసాద్ ఎడ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## బీ-ఫామ్ అందుకున్న ఏడు డివిజన్‌ల కాంగ్రెస్ అభ్యర్థులు

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 03 (జనం సాక్షి):** రామగుండం కార్పోరేషన్ పరిధిలోని కాలనిలో 14, 15,16,1 7,18 ,19, 20 డివిజన్‌లకు చెందిన అభ్యర్థులు బీ-ఫామ్ అందుకున్నారు. మంగళవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన సభ్యుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండేటీ రాజేష్ అందజేశారు. 14వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా బదావత్ శంకర్‌నాయక్, 15వ డివిజన్ బత్తిని స్వరూపశ్రీనివాస్, 16వ డివిజన్ గడ్డం భాగ్యలక్ష్మితిరుపతి, 17వ డివిజన్ అనుము స్వరూపరాములు, 18వ డివిజన్ దేవనపల్లి చక్రపాణి, 19వ డివిజన్ మారెల్లి సుశీల రాజిరెడ్డి, 20వ డివిజన్‌లో బండ రమేష్‌రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్‌లలో గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.



# రహదారి ఏర్పాటు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (జనంసాక్షి)**వేములవాడ అర్బన్ మండలం లోని చంద్రగిరి గ్రామంలోని బీడీ కార్మికుల కాలనీలో రహదారి ఏర్పాటు పనులను మంగళవారం సర్పంచ్ ముత్త సంజన మహేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బీడీ కార్మికులకు కేటాయించిన స్థలంలో గత 20 ఏండ్ల నుండి రహదారి లేక కాలనీ ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.గ్రామ అభివృద్దే ధ్యేయంగా పాలక వర్గం పని చేస్తుందన్నారు.ఆమె వెంట ఉప సర్పంచ్ ఈర్నాల రాజు, వార్డు సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే నివారించాలి

## - డిప్యూటీ పారామెడికల్ అధికారి బి,దేవి సింగ్



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 03(జనంసాక్షి) :** కుస్టు వ్యాధిని ప్రారంభ దశలోనే నివారించుకోవాలని డిప్యూటీ పారామెడికల్ అధికారి బి దేవి సింగ్ సూచించారు. మంగళవారం,సాంఘిక సంక్షేమ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గర్రెపల్లి నందు లెప్రసీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కుష్టు నివారణ పక్షోత్సవాల్లో భాగంగా కుష్టు వ్యాధి గురించి పూర్తిగా అవగాహన కల్పించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం ఎస్ ఎల్ ఎ సి అనే ప్రోగ్రాం ని మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జనవరి,30 నుండి 13, ఫిబ్రవరి వరకు 15 రోజుల పక్షోత్సవాలను జరుపుకుంటున్నాము అందులో భాగంగా కుష్టు నివారణ పై ప్రతి గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించి నీటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అందులో భాగంగా స్కూలులో కుష్టు వ్యాధిపై బి దేవి సింగ్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందినట్లయితే ఎలాంటి అంగవైకల్యం రాకుండా జాగ్రత్త పడవచ్చు దీనిని ఎం డి టి అనే బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు. దీనికి సంబంధించిన మందులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా అందజేయబడతాయన్నారు. ఈ వ్యాధి లక్షణాలు శరీరం పైన మో బారిన మచ్చలు ఏర్పడటం అవి రాగి రంగు కలర్ లో ఉండటం 3చర్మం పాలిపోయినట్లు ఉండడం మచ్చలపైన చెమట రాకపోవడం చర్మం కంటే మచ్చలు ఉబ్బెత్తుగా ఉండడం ఇలాంటి లక్షణాలు కలిగినటువంటి వారు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్,కుచూపించి మందులు వాడినట్లయితే ఎలాంటి అంగవైకల్యము రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ ,పి హెచ్ ఎన్, హెచ్ వి స్కూల్ ప్రిన్సిపాల్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ,ఆశా కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ మహమ్మారిని పారద్రోలాలి

## - జడ్జి దుర్గం గణేశ్

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 03(జనంసాక్షి) :** క్యాన్సర్ మహమ్మారిని పారద్రోలాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషంట్లకు క్యాన్సర్ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ రమాదేవి, న్యాయవాదులు మాడూరి ఆంజనేయులు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఎస్సై వేణుగోపాల్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 14 వ వార్డులో గుర్రాల స్వప్న శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 14వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని మరొకసారి అవకాశం ఇస్తే 14వ వార్డును సుందరంగా తీర్చి దిద్దుతానని 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ స్పష్టం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గతంలో కౌన్సిలర్ గా 14వ వార్డు ప్రజలకు సేవ చేశానని, సిసి రోడ్లు డ్రైనేజీలు త్రాగునీరు పారిశుద్ధ్యం తో పాటు విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి 14వ వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని మరొకసారి 14వ వార్డు అన్ని వర్గాల ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే 14వ వార్డు ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని గుర్రాల స్వప్న శ్రీనివాస్ స్పష్టం చేశారు.



## ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 03(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ మండలం, మున్సిపాలిటీ స్థాయి పోటీలు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దివ్యదర్శనరావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రతిభకు మంచి వేదిక లభిస్తోందని పేర్కొన్నారు. క్రీడలతో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ప్రకాష్ (పెద్దన్న) వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, సంధ్య, శ్రీవాణి,ఆసియా, సరోజ,స్వప్న,వెంకటేష్, మధుకర్,సంపత్, సత్యం, ఇక్బాల్, అజ్జు,రంజిత్, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై

## నిషేధాజ్ఞల కొనసాగింపు..

అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

చిన్నపిల్లలు,వృద్ధులు, రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా మరియు శబ్ద కాలుష్యం నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని, అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఏ ప్రాంతంలో ఎంత స్థాయిలో మైక్ సెట్ వినియోగించాలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు.

ఈ నిషేధాజ్ఞలు కూడా 01-02-2026 నుండి 01-03-2026 వరకు అమలులో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్.) 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్ 7(1), 2016, యాక్ట్ 22(1)(ఏ) నుండి (ఎఫ్), 22(2)(ఏ) అండ్ (బి), 22(3), సిటీ పోలీస్ యాక్ట్ 1348 నం. ఎచీ ఫసలీ,సెక్షన్ 30, పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం 01-02-2026 ఉదయం 6:00 గంటల నుండి 01-03-2026 ఉదయం 6:00 గంటల వరకు అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ కాలంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ తరహా కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలు చూపుతూ సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించేందుకు ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసు శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## ఘనంగా ముస్లింల షబేబరాత్ వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 03, (జనంసాక్షి) :** ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే క్షమాపణ రాత్రి ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం షాబాన్ నెల15వ రాత్రి షబేబరాత్ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల మసీదులల్లో ముస్లీం సోదరులు మంగళవారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. 14వ తేది సాయంత్రం నుండి దీనిని ముస్లీంలు ఆచారిస్తారు. ఈ రాత్రి అల్లాహ్ పాపాలను క్షమిస్తాడని, రాబోయే సంవత్సరానికి ప్రజల విధిని నిర్ణయిస్తాడని నమ్ముతూ, రాత్రంతా ప్రత్యేక ప్రార్థనలు, ఖురాన్ పఠనం, ఉపవాసాలు పాటిస్తారు. షబేబరాత్ ప్రాముఖ్యత, ఆచారాలు, అర్థం షబ్ అంటే రాత్రి బరాత్ అంటే విముక్తి లేదా మోక్షం, నరకం నుండి విముక్తి పొందే రాత్రిగా దీనిని భావిస్తారు. షాబాన్15వ తేదిన చాల మంది ముస్లీంలు ఉపవానం పాటిస్తారు. రాబోయే ఏడాదిలో మనుషుల మరణాలు, జననాలు, రిజ్క్ వంటివి ఈ రాత్రి నిర్ణయించబడతాయని నమ్మకం. ఇది రంజాన్ మాసానికి పదిహేను రోజుల ముందు వస్తుంది, దీనికి ఆధ్యాత్మికంగా చాల ప్రాముఖ్యత ఉందని మండల ముస్లీం మత గురువులు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్స్ పంపిణి చేసిన పోలీసులు



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 03, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సిరిసిల్ల డిఎస్పి కే. నాగేంద్రచారి ఆదేశానుసారం ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, బండ లింగంపల్లి గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ కే .రాహుల్ రెడ్డిలు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యాపట్ల అసక్తిని పెంపొందించి, విద్యాభివృద్ధికి ప్రోత్సహం అందించాలనే ఉద్దేశంతో ఈ స్టడి మేటిరియల్స్ పంపిణి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్నందున శ్రద్దగా, కష్టపడి చదివి మంచి మార్కులతో పాసై తల్లి తండ్రుల, గురువుల ఆశయాలను సాధించాలన్నారు. ప్రజాసేవతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా పోలీస్‌శాఖ విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందన్నారు. ప్రజలు పోలీసుల విధులకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజా రక్షణ కోసం పోలీసు శాఖకు తోడుగా ఉండాలన్నారు. చట్టపరమైన ఏ సమస్య వచ్చిన అవి తీర్చుడానికి, సమస్యలు పరిష్కరించడానికి ముందుంటామన్నారు.

## లయోలో కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయుడిపై.. దాడి కేసులో ఇద్దరు వ్యక్తులు రిమాండ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక మార్కండేయ కాలనీలోని లయోలా కోచింగ్ సెంటర్ లో గత నెల 31న విద్య బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు ఆకుల సదానందంపై చేసిన దాడిలో ఇద్దరు వ్యక్తులను మంగళవారం కోర్టులో హాజరు పరిచినట్లు గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ కే.రమేష్ తెలిపారు.కోచింగ్ సెంటర్ లోనీ విద్యార్థి, అతని బంధువులు ఉపాధ్యాయున్నీ కొట్టిన కేసులో ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ తెలిపారు. తదుపరి విచారణ తర్వాత మిగతా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

### భూషణరావుపేట గ్రామములో క్రీడాపోటీలో బహుమతి ప్రాధానత్సవం



**కథలాపూర్, ఫిబ్రవరి 3(జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలోని 26 వ జనవరి రోజు గ్రామ యువత వాలిబల్ మరియు క్రికెట్ పోటీలు నిరువహించడం జరిగింది. గ్రామంలోని వాలీబాల్ 6 టీం లు పాలుగోనగా అందులో మొదటి బహుమతిగా ప్రశాంత్ టీం గెలుపొందగా క్రికెట్ లో 4 టీం లు పాలుగోనగా పుల్ల రాజు టీం మొదటి బహుమతి గా గెలుపొందినరు. ఈ బహుమతి కార్యక్రమం లో గ్రామ సర్పంచి బద్ధం మహేందర్, ఉప సర్పంచి గంగా పోసయ్య, పాక్స్ డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి, వార్డ్ మెంబర్లు అరుణ్, ప్రశాంత్, పాతిమ బేగం, సంపత్ రెడ్డి, మరియు ద్రా శ్రీను, కాంగ్రెస్ కార్యకర్తలు చిన్నరెడ్డి కొత్తపెల్లి శ్రీను, బి ఆర్ ఎస్ కార్యకర్తలు కొత్తపెల్లి శ్రీను, లింగారెడ్డి,దేవుండ్ల వెంకటేష్, మరియు యువకులు పాలుగొనడం జరిగింది.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**వేములవాడ (జనంసాక్షి):**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే పట్టణంలోని సీఎన్ఆర్ కళామందిరంలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ మేనేజర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వొడితల ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు

**సైదాపూర్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి)**
సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ తనయుడు వొడితల ఇంద్రనీల్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్ల పంపిని చేశారు అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇంద్రనీల్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఉన్నత పదవులు పొందాలని మనస్పూర్తిగా కోరుకుంటూ జన్మదిన వేడుకలు నిర్వహించరు.

## అంజనాద్రి గుట్టపై బి-ఫామ్ లకు ప్రత్యేక పూజలు..

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం అంజనాద్రి గుట్టపై ఉన్న శ్రీ ధనుర్ బాణ రామాంజనేయ స్వామి ఆలయంలో, సప్తగిరి కాలనీ లోని శివాలయంలో రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ అభ్యర్థుల 'బి' ఫారమ్‌లకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి స్వామివారి ఆశీస్సులు కోరారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచి రామగుండం నగర అభివృద్ధికి కృషి చేయాలని రాజ్ ఠాకూర్ దంపతులు ఆకాంక్షించారు.



### రీ సర్వే చేసి అర్హులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ

# అందేలా చూడాలి

**మంథని ఆర్డిఓ కు వినతి పత్రం అందజేసిన చందనాపూర్ సర్పంచ్**

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందన పూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్ట్ లో అనేకమంది అర్హుల పేర్లు మిస్ అయ్యాయని.. రీసర్వే చేసి అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ మంథని ఆర్డిఓ సురేష్ కు చందనపూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. తమ వినతి పత్రంపై ఆర్డీవో సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఆయన వెంట 7 వ వార్డు సభ్యులు రామగిరి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరవెయ్యాలి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



**జనంసాక్షి రాయికల్ :**
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు జగిత్యాల రాయికల్ పట్టణ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశానుసారం రాయికల్ పట్టణ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ బీ ఫాములు అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ రాయికల్ మున్సిపల్ లో గులాబీ జెండా ఎగరడమే ధ్యేయంగా అందరు కలిసి పనిచేయాలని అన్నారు.
రాయికల్ పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పోటీ చేస్తున్న ఃఖీూ
**అభ్యర్థుల జాబితా...**
1 వ వార్డ్ కైరం రమణ, 2 వ వార్డ్ కట్కం రవి,3 వ వార్డ్ కన్నాక మహేందర్,4 వ వార్డ్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి,5 వ వార్డ్ వాళ్లకొండ సంధ్య,6 వ వార్డ్ మజిద తబస్సుం ,7 వ వార్డ్ ఎలిగేటి లతికా
8 వ వార్డ్ బొడసు నవీన్ ,9 వ వార్డ్ శ్రీరాముల సువర్ణ
10వ వార్డ్ పెండల వనిత,11 వ వార్డ్ మరంపెల్లి సాయి బాబు
12 వ వార్డ్ సిర్ప మణిదీప్

# జాఫర్ జమానా తలపిస్తున్న ఎమ్మెల్యే గుండాయిజం..

- బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరిస్తూ నామినేషన్ల విత్ డ్రాలు చేయిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..
- పోలీసు స్టేషన్ లకు పిలిపించి బీఆర్ఎస్ అభ్యర్థులకు బెదిరింపులు..
- పోలీసులా..కాంగ్రెస్ సేవకులా..
- రామగుండం లో ప్రజాస్వామ్యం ఉందా..
- ఈ ఎన్నికల్లో చందర్ అంటే ఏంటో చూపిస్తా..
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ద్వజం..




**గోదావరిఖని, జనంసాక్షి :**
గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము చెప్పిన విధంగానే జాఫర్ జామానాకు మించి రామగుండం నియోజకవర్గం లో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ గుండాయుజం చేస్తున్నాడు... ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ ని ఎదోక్కోలేక బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను బెదిరించి గెలిచామని ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ సంబరపడిపోతున్నరని ఈ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ అంటే కోరుకంటి చందర్ అంటే ఎమిటో చూపిస్తాన ని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ద్వజమెత్తారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీస్ స్టేషన్ ల పిలిపించి కొందరు పోలీసు అధికారులు వారిని భయభ్రాంతులకు గురిచేసి నామినేషన్లు విత్ డ్రా చేసుకోవాలని భయపెడుతున్నరన్నారు. రామగుండం నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్పార్టీకి సేవకులుగా మారిపోయారని వారి సేవలో వీరు తరలిస్తున్నారన్నారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన అంతా నియంత దుర్మార్గ పాలన సాగుతోందని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు చరమగీతం పాడుతారన్నారు. ఎన్నికల్లో గెలిచే దమ్ము ధైర్యం లేని మాక్కాన్ సింగ్ మా పార్టీ అభ్యర్థులను భయపెట్టి బెదిరింపులు ఎన్నికలనుండి విత్ డ్రాలు చేయించి సంబరపడిపోతున్నారు అని ఈ ఎన్నికల్లో కోరు కంటి చందర్ అంటే ఏంటో చూపిస్తానని హెచ్చరించారు.పోలీసులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి కేసులు పెడతామని భయపెట్టే సంస్కృతి ఎక్కడైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చెప్పిన మాటలకు తోకాడిస్తూ పోలీసులు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి బీ.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కడతారని అన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు గోపు అయులయ్య యాదవ్ నడిపెల్లి మురళీధర్ రావు, నారాయణదాసు మారుతి, చల్లా రవీందర్ రెడ్డి, దుర్గా రావు, చెలకలపల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్ , బుర్ర శంకర్ గౌడ్ , బుర్రి వెంకటేష్, ఆవునూరి వెంకటేష్ , బచ్చాల రాములు తదితరులు పాల్గొన్నారు.